676) వరాళి

ప॥ బయలీదించీ నదివో ప్రాణులను హరిమాయ। క్రియదెలుసుకొనేటి కీలింతేకాని॥

చ॥ పెక్కుపురుషులలోన బెరశొకసతియుంటే। యిక్కువైయందే నాటు నిందరిచూపు।
దక్కి యందరికాగిళ్ళ తరుణి యుండుట లేదు। గక్కన వట్టియాసల గరగుటేకాని॥

చ॥ చింతకాయక జ్ఞాయము చేరి యిసుమంతవుంటే। అంతటనే నోరూరు నందరికిని।
పొంతనే నాలుకలకు పులుపై యుండుటే లేదు। కొంత భావించి మింగేటి గుటుకలేకాని।

చ॥ శ్రీవేంకటేశుతేరు దీసేటిమనుజులెల్లాను। సేవగా నేమే చేసితిమందురు।
ఆవల నాతడే తమ అంతరాత్మయై యుండి। కావించుట యెరగరు గర్వములే కాని॥